



# అల్లుడూ మామ

చెళ్లూరి సీతారాజేశ్వరరావు

రామ్మూర్తి లాన్‌లో ఈజీ చైర్‌లో కూర్చుని పేపరు చూస్తున్నాడు. చల్లబడి పోయిన ప్రకృతి నుంచి చల్లటిగాలి వీస్తోంది. ప్రక్కనున్న మల్లె, సన్న జాజి చెట్ల పరిమళం హాయినిస్తున్నాయి. ఆఫీసు నుంచి రాగానే స్నానంచేసి ఒక కప్పు కాఫీ త్రాగి చుట్ట కాలుస్తూ పేపరు సాంతం చదవడం అతనికి చాల యిష్టం.

చుట్ట ఆరిపోయింది. అగ్గి పెట్టె తీశాడు. పుల్లలు లేవు. విరిగిపోయిన పుల్ల వుంది. దానితో పని జరగలేదు. "రాణీ! రాణీ!" కేకవేశాడు.

'పట్టుకుంటే చంపేస్తా' సీరియస్‌గా చదువుతున్న రాణి, కిటికీలో నుంచి విసుగ్గా చూసింది. 'ఏం నాన్నా' వీలైనంత చిరాకు పడిపోయింది. సస్పెన్సు బ్రేకయింది.

"అగ్గిపెట్టె తీసుకురా!"

"ఇంకా ఏమయినా కావాలా? మళ్లీ మళ్లీ రాను." అగ్గిపెట్టె యిచ్చి రాణీ ప్రశ్నించింది.

'ఏం వద్దు."

రాణీ కదిలింది. మెట్లు ఎక్కుతుంటే గేటు చప్పుడయింది. "రామ్మూర్తిగారు వున్నారండీ"అన్న ప్రశ్న దూసుకు వచ్చింది.

"ఆ కుర్చీలో వున్నారు వెళ్లండి" రాణీ వెనక్కి చూడలేదు. లోపలికి పరుగెత్తింది.

భద్రం నొచ్చుకున్నాడు. ఆ తిరస్కారం అతడ్ని బాధించింది. అంతకంటే సమాధానం యివ్వకపోయినా బాధపడడు. ఏ చెముడోనని సరిపెట్టుకుని వుండేవాడు. ఆశాభంగమే కల్గింది. అసలే అతడికి సెంటిమెంట్సు ఎక్కువ. 'ఫలానా శకునం వల్ల యిలా జరిగిందా?' అనుకున్నాడు.

భద్రం లాన్‌వైపు నడిచాడు.

"నమస్కారమండీ"

"ఎవరు?" పేపరులోంచి ప్రశ్న.

"నన్ను భద్ర మంటారు"

"ఇంకేమనరా?" వెటకారం.

"అనివుంటే అదీచెప్పేవాణ్ని"అభిమానం.

"ఓహో! ఏమిటిలా వచ్చావ్" నిర్లక్ష్యం.

"మీతో పని వుండి వచ్చాను." వినయం.

రామ్మూర్తి యింత సేపటిదాకా పేపరు తొలగించలేదు. భద్రం ఈ ప్రవర్తనకి విస్తుపోయాడు.'ఆ పిల్లలాగే వుందే యిక్కడానూ' అనుకున్నాడు. చివరకి రామ్మూర్తి చిరాగ్గా పేపరు తొలగించి "ఎవరయ్యా నువ్వు? ఏమిటీగోల" మండిపడి పోయాడు.

భద్రం అవాక్కయి పోయాడు. కళ్ల వెంబడి బాధ తొణికిసలాడింది. ఈ అవమానంతో పూర్తిగా తాను వచ్చిన పని మరచిపోయాడు. దిక్కులు చూడటం తప్ప మాట రాలేదు.

"నిన్ను బతిమాలాలా ఏమిటి?" రామ్మూర్తి గంయ్ మన్నాడు.

భద్రం నోరు పెకలించుకున్నాడు. రామ్మూర్తిని భయం భయంగా చూస్తూ: "మీ ఫ్యాక్టరీలో క్లరికల్ పోస్టుకి నేను అప్లయ్

చేశాను... ...'' అంటున్నాడు.

"అంచేత నా దర్శనానికి వచ్చావన్నమాట ...అసలు నువ్వు చదువుకున్న వాడివేనా? ఏమైనా బుద్ధుందీ ... ఇంటర్వ్యూ రేపు పన్నెండు గంటలకి...ఇప్పుడెందుకు వచ్చావ్? నా యింటికి రమ్మని చెప్పలేదే...ఇది ఆఫీసు కాదు! గో అండ్ మీట్ మీ టుమారో ఎట్ ఆఫీస్. నా విలువైన కాలాన్ని ఏ మాత్రం యిక పాడుచెయ్యకు."

భద్రం ముఖం నల్లబడి పోయింది. ఆందోళన, పెల్లుబికిన దుఃఖావేశం వల్ల చెమటలు పట్టేసినాయ్! రామ్మూర్తి ప్రవర్తన కారం రాచినట్లుయింది—ఏ సమాధానం యిక యివ్వాలనిపించలేదు. వెనక్కి తిరిగి గేటు తీసి నడచాడు. కిటికీలో నుంచి ఆ నల్లటి పిల్ల నవ్వుతోంది. భద్రం తల కొట్టివేసినట్లు బాధపడిపోయాడు.

"ఏ వూరు నుంచి వచ్చావ్?" వెనక నుంచి రామ్మూర్తి ప్రశ్న.

భద్రం వెనక్కి తల తిప్పి "మాది శివపురం ...మా తాతయ్య ఆదిశేషయ్య అస్తమానూ 'మా రామ్మూర్తిని కల్సుకోరా, నౌకరీ యిస్తాడు.' అని పోరేవాడు. చచ్చాకనయినా ఆయన మాటకి గౌరవమిద్దామని వచ్చాను. మీ చివాట్లు తినవల్సి వచ్చింది. కొత్తవారి పట్లే మీ రింత దారుణంగా ప్రవర్తిస్తే, పాతవారి పట్ల యింకెంత దారుణంగా వుంటుందో! ఇంతకంటె ఆ వెల్కం హోటల్లో పనే నయం. సెలవు. మీ పరిచయానికి థాంక్స్" వేగంగా ముందుకు నడచాడు.

"భద్రం...భద్రం" రామూర్తి పిలుపుని లెక్కచెయ్యలేదు.

"ఎవర్నండి ఆ పిలుపు?" ధనమ్మ వరండా నుంచి భర్తని అడిగింది.

రామ్మూర్తి మాట్లాడలేదు. అతడి ఆలోచనలు భద్రం చుట్టూ వున్నాయి. భద్రం అన్న మాటలలో దూషణ లేకపోయినా, ఆ కళ్ళలోని కసి నిస్సహాయత, క్రోధం రామ్మూర్తి మరచిపోలేక పోయాడు. భద్రం మీద తాను చూపిన ఆవేశాన్ని ఆ ఒక్కచూపు అధిగమించి వేసింది. భద్రం దృష్టిలో తన మీద హీనభావం ఏర్పడిపోయి వుంటుంది. చిన్నవాడయినా తనని ఓడించి వేశాడు.

ఆదిశేషయ్య మరణించాడని తెలిశాక, రామ్మూర్తిలో పశ్చాత్తాపం బయలుదేరింది. కాని అప్పటికి సమయం మించిపోయింది. తాను కేకవేస్తున్నా భద్రం ఆగలేదు. ఎలా ఆగుతాడు? తన అహాన్ని, అధికారాన్ని అసమంజసంగా ప్రదర్శించాడు. భద్రం అసలు నిజాన్ని తర్వాత తెలిపాడు.

చీకటి వాలిపోతోంది. ప్రహరీ పక్కనున్న వీధిదీపం కాంతి లాన్‌మీద పడుతోంది. రామ్మూర్తి పేపరు విసిరేసి ఆలోచిస్తూ పడుకున్నాడు. ఆదిశేషయ్యని తను ఎలా మరచిపోతాడు? భావన్నారాయణ వేసిన దావాలో తనకెంత సాయం చేశాడు. అతడు సాయం చేసివుండకపోతే తాను ఎక్కడ వుండేవాడు. ఈ నాడిలా అధికారం చెలాయించేవాడా? రెండేళ్ళక్రితం ఏలూరులో కనిపించాడు శేషయ్య. తనని చూసి ఎంతి దయ్యాడు! అప్పుడే నూరేళ్ళు నిండాయా?—

"లోపలికి రారాదూ?" ధనమ్మ వచ్చి ప్రక్కనున్న సిమెంటు బెంచీమీద కూర్చుంది.

రామ్మూర్తి భార్యని గమనించలేదు. అంతరంగంలో ఆదిశేషయ్య శపిస్తున్నాడు. మానసికంగా చిత్రహింస పెడుతున్నాడు. "రామ్మూర్తీ... నువ్వుచేసే సాయమిదా?" నిలేసి ప్రశ్నిస్తున్నాడు.

ఆదిశేషయ్యతో అనేక అనుభూతులు అంతరంగంలో దృశ్యాలవుతున్నాయి. జీవితం రెండోభాగంలో ఆదిశేషయ్య కష్టాలే అనుభవించాడు. రాజకీయాల్లో 'కుట్ర' ప్రవేశించి పదవీ భ్రష్టుణ్ణి చేసింది. లారీల వ్యాపారం నష్టమయమయింది. కొడుకు కోడలు [illegible]న ప్రమాదంలో మ[illegible]ంచారు. ఏమనిషికి యింతకంటె మాత్రం చీకటి కావాలి?

ఏలూరులో కనిపించినపుడు లేమిస్పష్టంగా ఆదిశేషయ్యలో కనిపించింది. తాను స్నేహభావంలో సాయం చేస్తానని ఐచ్ఛికంగా ప్రకటించినా తిరస్కరించాడు.

"చూద్దాం రామ్మూర్తీ ... రోజులు యింతకంటే ఖరాబయితే నీసాయం పుచ్చుకుంటాను."

ఎంత అభిమానం. భద్రం మరి వాడి మనవడుకాదూ? డబ్బుకి పేదయినా, అభిమానానికి పేదకాదు. తను ప్రారంభంలోనే మంచి చెడ్డలు అడిగివుంటే యింత గొడవ జరిగివుండేది కాదు.

"ఏమిటి మాట్లాడరు? మూగనోము పట్టారేమిటి?" ధనమ్మ హెచ్చరించింది.


"ఏమిటే నీగొడవ..."

"ఇంతకీ ఏమిటి సంగతి... ఇందాకా వచ్చి నబ్బాయి ఎవరు?"

"శేషయ్య మనవడు. శేషయ్య పోయాట్ట..."

"రూపాయలకి వచ్చాడా?"

ధనమ్మ తనభర్త కల్పవృక్షమని, పెద్ద అంకెల జీతం పుచ్చుకుంటున్నాడని, బంధువులు, మిత్రులు అసూయపడి దోచెయ్యడానికి వస్తారని తలపోస్తుంది.





"చాలా ఖరీదైనదా?"



"కాదు. ఇది కమలావారి తయారీ."



తక్కువ ఖర్చుతో ఎక్కువ చూపులు!

కమలా

పోలియష్టర్ బ్లెండ్ సూటింగులు

CU-A 1311


## అల్లుడూ — మామ

"మనం రూపాయలు ఎగరేస్తున్నామని తెల్సి వచ్చాడు" వ్యగ్యం విసిరాడు.

"ఏ సంగతి సవ్యంగా చెప్పారు కనక."

"నువ్వు చెప్పనిస్తేకదా!... ఇంట ర్వ్యూకి వచ్చాడు !"

ధనమ్మ ముందరకి వంగింది. కంఠస్వరం తగ్గించి "పెళ్లిగట్టా అయిందేమో !"

భద్రానికి తానేం సాయపడలేక పోయాను. వచ్చినవిషయం పూర్తిగా తెల్సుకోలేక పోయాను. అన్న ఈ దిగులులో రామ్మూర్తి వుండగాభార్య క్రాస్‌పరీక్ష మరింత కోపాన్ని కల్గచేసింది!

"నోర్మ్యుయ్...వెధవగోల... పోయి అన్నం వడ్డించు !"

ధనమ్మ లేచింది. "కోపం ముందుంటుంది... నాలుగూ అడిగి తెల్సుకోడం మీకు నామర్దా. ఇక దానికా మూడుముళ్ళూ ఎలా పడతాయి ?"

"నీకు ఒక్కదానికే భాధ్యతవుంది మరి"

తొమ్మిదిన్నరకి భోజనాలు అయినాయి. రామ్మూర్తి వరండాలో చుట్టకాలుస్తూ రేడియో వింటున్నాడు. రాణి శవసాహిత్యంలో వుంది. ధనమ్మ వంటిల్లు సవిరించుకుని, తాంబూలం తీసుకుని వచ్చింది. గేటువేసి మరో కుర్చీలో తాను కూర్చుంది.

"ఆ భద్రాన్ని పోనివ్వకండి!...అయినవాడు. మన రాణమ్మనిద్దాం. నలుగురేసి పిల్లలున్నవారు వరుసగా చేసేస్తున్నారు. మనం ఒక్కదానికే చెయ్యలేక పోతున్నాం. మీకెంత సేపు ఫ్యాక్టరీ, పేపరూ తప్ప మరో గొడవ లేదు. ఇలా అయితే ఎలా ?"

రామ్మూర్తికి ధనమ్మ సమస్య. ధనమ్మకి రాణి సమస్య ఆపిల్లకి పెళ్లివిషయమ్మై ఏం కోరికలున్నాయో తెలియవుకాని, ధనమ్మకి మాత్రం చాలా వున్నాయి. పిల్లాడు ముందు తనకి నచ్చాలి. కూతురి విషయంలో అమాయకురాలనీ, ఆబాధ్యతకూడా తానే నిర్వర్తించాలని ధనమ్మ నిశ్చయించుకుంది. గతంలో రామ్మూర్తి నాలుగు, అయిదు సంబంధాలు తెచ్చాడు. నాలుగు ధనమ్మ తిరస్కరిస్తే, మిగతాది వచ్చినవాళ్లు తిరస్కరించారు.

"పిల్ల బాగోదన్నారు !'

అది నిజమే! రాణి అందంగా వుండదు. నల్లగా వుంటుంది. గాలికి ఎగిరిపోయేలా వుంటుంది. ఎడంకన్ను మెల్ల. ఎన్నివేలు

పొయ్యడానికి సిద్ధంగావున్నా రాణికి కళ్యాణ తార రావడంలేదు.

వచ్చినవారికి రాణి తన కూతురని పరిచయం చెయ్యడం కూడా బాధగానే వుంది. ఆమె అనాకారిత్వం సవాల్‌గా వుంది. పైగా భార్య వివాహ విషయంలో పెడుతున్న ఆంక్షలు చాల అన్యాయంగా వున్నాయి తనకే వెగటుగా వుంటే, వచ్చినవారి మాట ???

"దాని పెళ్ళిసంగతి నాతో చర్చించకు!" విసుగుతో అన్నాడోసారి.

"దారేపోయేవారితో చెప్పనా? వారికేం అవసరమూ?"

"నీ హిరణ్యాక్షవరాలతో దాని పెళ్ళి చెయ్యలేవు."

"మంచి సంబంధం చూడమంటున్నాను. అదీ తప్పే?"

ఈ ఘర్షణలన్నీ రాణికి సుపరిచితం తన పెళ్ళికై తల్లీ దండ్రీ పోట్లాడుకోవటం ఆపిల్లకి తమాషాగా వుంటోంది. ఆమెది తల్లిపక్షమే!

"వాణ్ణి తిరిగి కనిపించనీ..." రామూర్తి నిద్రలోకి జారిపోయాడు.

"ఈయన ఎప్పుడూ యింతే!" సణుగుకుంది ధనమ్మ.

* * *

మర్నాడు పన్నెండున్నరకి ఇంటర్వ్యూలిస్తూ చూశాడు రామ్మూర్తి. భద్రానిది నాలుగువందల రెండో నెంబరు. బియ్యేదాకా చదివాడు. పాత అనుభవంకూడ వుంది. 'ఫర్వాలేద'నుకున్నాడు.

అయిదున్నరకి పూర్తయింది ఇంటర్వ్యూ.

భద్రం రాలేదు! ఆశాభంగం చెందాడు రామ్మూర్తి.

భద్రం రాకపోవడం ప్రాజక్టు పూర్తిగా ధ్వంసమయిపోయింది. నిన్న తన ప్రవర్తనకి భద్రం గాయపడి వుంటాడు. అందుకే వచ్చి వుండడు.

హఠాత్తుగా భద్రం మాటలు గుర్తు వచ్చాయి.

కారులో బయలుదేరాడు. బజారులో అంబాసిడర్ పరుగు తీస్తోంది. రామ్మూర్తి మనసు కలగూరగంపలా వుంది. భద్రంని కల్సుకోవడం ధ్రిల్‌గానే వుంది.

వెల్‌కం హోటల్ మధ్యగావుంది పట్టణానికి. పెద్ద హోటలనే చెప్పాలి. మంచి రష్‌గా వుంది. భద్రం 'పేస్ట్రీస్ప్రూలు' రాస్తున్నాడు. అప్రయత్నంగా రామ్మూర్తిని చూశాడు. దృష్టి మార్చేశాడు.

కౌంటర్‌లోవున్న ప్రొప్రయిటర్ మర్యాదగా లేచాడు. పట్టణ ప్రముఖులలో రామ్మూర్తి ఒకడు. "చాల సంతోషం...రండి రండి" అంటూ ఆహ్వానించాడు.

"భద్రం కావాలి..."

"భద్రం...భద్రం...భద్రం—"ప్రొప్రయిటర్ కేక వేశాడు.

రామ్మూర్తి కారుదగ్గరకి నడిచాడు. భద్రం అయిష్టంగా వచ్చాడు బయటకి. ప్రొప్రయిటర్ ఆజ్ఞకి లోబడి వచ్చినట్లుంది తప్ప, రామ్మూర్తి గౌరవం వల్ల రాలేదన్నట్లు ముఖం చెబుతోంది.

"ఇంటర్వ్యూకి ఎందుకు రాలేదు?"

"ఫలితం వుంటుందనుకోలేదు."

"నిరాశపడి వెనక్కిపోతే ఎలాగోయ్. వస్తే వచ్చి వుండేదేమో!"

"అంత ఆశ నాకు లేదులెండి!"

రామూర్తి నవ్వాడు. "అచ్చు తాతలాగే మాట్లాడుతున్నావే... కమాన్! కారెక్కు. నీతో పనివుంది."

భద్రం మాట్లాడకుండా కారెక్కాడు...

రామ్మూర్తి అనేక ప్రశ్నలు వేశాడు. భద్రం నడిచిన, నడుస్తున్న జీవితాన్ని సమీక్షించాడు. భద్ర తనని గురించి ఏమీ దాచుకోలేదు.

"ఇంకా మా తాతయ్య నాకోసం ఏదో చేయాలన్న ఆశ నాకు లేదుసార్! తనరక్తాన్ని మరిగించి నన్ను పెంచాడు. పెద్ద చేశాడు. తాతయ్యని నా నీడలో సుఖపెట్టాలని ఆశించాను. ఆ ఛాన్స్ నాకు భగవంతుడివ్వలేదు. ఆస్తిపాస్తులు యివ్వకపోయినా కొండంత అభిమానం చూపించాడు. ఎలాబతికితే మంచిదో చెప్పాడు. హోటల్‌లో సామాన్య జీవితం గడుపుతున్నా, తాతయ్య చెప్పినట్లు ఎవర్నీ ఆశించకుండా బ్రతుకుతున్నాను. కలలో తాతయ్య నన్ను ఆశీర్వదించాడు."

అతడిమీద తాతయ్య ప్రభావం రామూర్తి చూశాడు. ఆదిశేషయ్య పట్ల అతడికి వున్న భక్తి, గౌరవం వెల్లడయ్యాయి. రామ్మూర్తి సంతోషించాడు.

"ఏమేవ్ భద్రమొచ్చాడు"పాత బంధువులా రామ్మూర్తి కేక వేశాడు.

రాణి తేరిపారచూసింది. డిటెక్టివ్‌పుస్తకం మూసి బయటకి వచ్చింది. "అమ్మ లేదు నాన్నా! గుడికి వెళ్ళింది."

రామ్మూర్తి కాస్త నిరాశపడ్డాడనే చెప్పాలి. ముఖం చిట్లించాడు. "అలాగా...కాఫీవుందా!"

రాణి లోపలికి పరుగు ఎత్తింది.

తర్వాత యిద్దరూ లాన్‌లో కూర్చున్నారు పిచ్చా-పాటీ మాట్లాడుతూ! భద్రానికి గతానికి, ఈ రోజుకి గల వ్యత్యాసం తెల్సింది. నిన్న ఈసరికి చివాట్లు తింటున్నాడు. ఇవాళ హాయిగా సమానంగా కూర్చుని మాట్లాడుతున్నాడు.

చీకటి పడుతుండగా ధనమ్మ వచ్చింది. భద్రాన్నిచూసి సంతోషించింది. ఎంతో పరిచయమున్న బంధువులా మాట్లాడింది.

"నిన్నుచూసి వెళ్ళిపోతానంటున్నాడు..."


"ఇంకా నయం! ఇవాళ్టికి లాభం లేదు. క్షణంలో వంట చేసేస్తాను."

వంట చేస్తున్నంతసేపు ధనమ్మ కూతురి పెళ్ళి ఆలోచిస్తూనే వుంది. భద్రం నచ్చాడు. రాణికి కాబోయే భర్తకి కావల్సిన లక్షణాలు భద్రంలో పుష్కలంగా వున్నాయి. భద్రానికి యిక వెనకా ముందూ, ఎవరూలేరు. ఇల్లరికానికి బాధలేదు. ఆర్థిక స్తోమతు కూడ అంతంతమాత్రం కనుక తాము చెప్పినట్లు వింటాడు. యాభై వేలు పోసి సంబంధం చూసే తాహతులో తాము వున్నా, ధనమ్మకి ఆపద్ధతి ఎంతమాత్రమూ నచ్చదు.

రాణి లేకలేక పుట్టింది. అదంటే చాల గారం కూడాను. పెళ్ళిద్వారా దాన్ని తమకి దూరంచేసుకోవాలంటే కష్టమే మరి! అందువల్ల తమకంటె తక్కువలోవాణ్ణి, ఇల్లరికం తెచ్చుకుంటే రెండు బాధ్యతలూ నెరవేరతై! పై అంతస్తువారితో తాము తూగలేరు. సమాన స్థాయిలో వారికి రాణి నచ్చదు. ఇక మూడోపద్ధతి. అదే తమకు చాల లాభమని ధనమ్మ గుర్తించింది.

"ఏమేవ్ మీ నాన్నని ఇలా రమ్మను."

(39వ పేజీ చూడండి)



# అంతేవాసికిచ్చిన అనుమతులు



ధర్మపథం
బులుసు వెంకటరమణయ్య

అంతేవాసి అంటే గురుకులవాసం చేసి విద్య నేర్చుకునేవాడు. అతడు గురువుగారి యింట్లోనే నివసిస్తూ, గురువు మనస్సు కనిపెట్టి ప్రవర్తిస్తూ శుశ్రూష చేస్తూ విద్యను అభ్యసించేవాడు.

గురువు సాధారణంగా సామాన్య సంసారియే ! అందువల్ల ఆయనకు భారంగా తోచకూడదు కాబట్టి గురుగృహంలో భోజనం చెయ్యకుండా ఇతరత్రా మధుకరం చేసుకొని భుజించాలనే నియమం కూడా ఉన్నది ఆ భిక్ష ఎత్తడంకూడా అయిదు ఇళ్లలోనే ! ఆరో ఇంటికి వెళ్లకూడదు. అయిదు ఇళ్లలో ఏమి దొరికితే దానితోనే తృప్తిపొందాలి దీనినే 'పంచభిక్ష' అంటారు.

ఈ నియమాలకు కారణం — ఆహారం మీద ఎక్కువ ఆపేక్ష లేకుండా, విద్యావ్యాసంగం చెయ్యవలెననే సంకల్పమే !

అయినా అంతేవాసికి కొన్ని అనుమతులు ఇయ్యబడినవి అవి—

'అష్టౌ తాన్య వ్రతఘ్నాని
ఆపో మూలం ఫలం పయః,
హరిర్బ్రాహ్మణ కామ్యా చ
గురో ర్వచన మౌషధమ్ '

అవసరమైనప్పుడు ఇతరులవల్ల నీళ్లు తీసుకోవడం, మూలాలుగాని, పండ్లుగాని, పాలుగాని కోరి యిస్తే స్వీకరించడం నియమానికి భంగంకాదు యజ్ఞ యాగాదులలో హవిస్సును గ్రహించడం తప్పుకాదు బ్రాహ్మణులు కోరినదానిని నెరవేర్చడమున్నూ దోషరహితమే ! గురువుగారు ఏమి చెప్పినా— అది మంచిపనైనా సరే, చెడ్డ పనియైనా సరే — (గురువులు చెడ్డపనిని చెప్పరనుకోండి) దానిని జరపడము వ్రతభంగం కాదు ఆ రీతిగానే తనకు అనారోగ్యం సంభవించినప్పుడు వైద్యుల నడిగి మందు తీసుకోవడమున్నూ విరుద్ధం కాదు

ఈ విధంగా ఎనిమిది అనుమతులు ఈయబడినవి వీటిని మించి మరి వేనినీ స్వీకరించడం గాని, చెయ్యడంగాని వ్రతభంగానికి కారణాలు కాగలవు

పూర్వకాలంలో విద్యార్థి అనుసరిస్తూ వుండే పద్ధతి యిది

## అల్లుడూ — మామ

(13వ పేజీ తరువాయి)

వసారాలోకి వచ్చి రాణితో అంది

"ఇప్పుడునీకు ఆయనగారితో పనిఏమిటి?"

ధనమ్మ విసుగుకుంది. "కాలక్షేపం కాక ! ఒకసారిపిలవ్వే అంటే ఏవిలా పోకిర్లు పోతున్నావే? ఇదంతా నాకోసంటే. . వెళ్లిఆయన్ని పిలు. పరుగెత్తుకురాక నువ్వక్కడ కూర్చో భద్రం ఒక్కడూ వుంటాడు" ఆదేశించింది.

"అమ్మ పిలుస్తోంది" రాణి లాన్‌లోకి వెళ్లి చెప్పింది.

రాణి రాకతో విసుగుతూ లోపలికి వచ్చాడు

"ఏమిటట తమ సందేశం ! "

ధనమ్మ బంగాళాదుంపలు తరుగుతోంది. భర్త చిటపటలు ఆమెకి అనుభవమే కనుక, లెక్కచెయ్యలేదు 'భద్రం ....''అర్థోక్తిలో ఆగిపోయింది తన ప్రణాళికా రచనకి భర్త హావభావాలు ముఖ్యంగా ముందు తెలియాలి తన ఆలోచనకి రెండు మార్గాలు వుంచుకున్నది ఆమె !

" ఏమిటి భద్రం ? " గడప మీద కూర్చున్నాడు.

"అతడి వుద్యోగం ఏమి అయిందంటారు ?"

"అది అతడికి, ఆదిశేషయ్యకి నేను చెయ్యగలిగిన కనీస వుపకారం."

"అయితే మన రాణమ్మని అడగండి"

"ఏమిటి నీ వుద్దేశ్యం "

"ఏముందీ ... రాణి పెళ్లి అవుతుంది. అతడి కోరికా తీరుతుంది "

"బాగుంది ప్లాను వెధవ్వేషం వెయ్యకు రెంటికీ లంకె పెట్టమంటావా ? అది నాకు చేతకాదు అలా అడగటం చాలా నీచం "

రామ్మూర్తి పెద్ద పెద్ద కేకలే పెట్టాడు

ధనమ్మ కొద్దిగా వణికింది వసారా కిటికీ నుంచి చూసింది భద్రానికీ మాటలు వినిపిస్తాయని ఆమె భయం రాణి భద్రం ఏదో మాట్లాడుకుంటున్నారు ఈ మాటలు వినలేదని రూఢి చేసుకుంది

" ఏమిటా అరుపులూ ? దాని పెళ్లి చెయ్యరా ఏమిటి ?"

"చెయ్యనని చెప్పానా?."

"ఇంతకంటె వేరే చెప్పాలా ?"

"అలా అడగటం పద్ధతా ?"

పరస్పరం ప్రశ్నలు వేసి కోవడంతో సమస్య ఆగిపోయింది ఏ ఒక్కరూ తగ్గలేదు ఒకర్ని ఒకరు గెలవాలని చూసుకున్నారు తప్ప, వ్యవహారం ఎంత దాకా సాధించామో చూసుకోలేదు రామ్మూర్తి కోపంతో అక్కడ్నుంచి లేచిపోయాడు "నాకుసంబంధం లేదంటూ "

"అన్నీ నేనే ఏడ్వాలి !" ధనమ్మ గింజుకుంది

మర్నాడు తొమ్మిదింటికి రామ్మూర్తి ఫ్యాక్టరీకి వెళ్లిపోయాడు వంటపని కూతురికి ఒప్పగించి ధనమ్మ వచ్చి భద్రం దగ్గర కూర్చుంది భద్రం పేపరు తిరగేస్తున్నాడు.

"మనమంతా దగ్గరి వాళ్ళమే గయ్యా ... ఈ మధ్యలో రాకపోకలు తగ్గి దూరమయిపోయాం కాని, మునుపు ఎలా వుండేవాళ్లం? తాతయ్య ఎప్పుడు వచ్చినా యింటికి రాకుండా వెళ్లేవాడా ? రాణమ్మంటే ఎంత ప్రాణం పెట్టేవాడు ? 'మా భద్రి కివ్వండే పిల్లని' అనేవాడు ఏమిటో, ఏదీ చూస్కోకుండా వెళ్లిపోయాడు ఆయనకేం పుణ్యాత్ముడు " లౌక్యంగా విషయం చెప్పింది

"భద్రానికి ఉద్యోగం యివ్వాలని చెప్పి వుంచాలె !" హామీయిచ్చింది తర్వాత.

"ఇలా చూడు భద్రం నీకు వెనకా ముందూ ఎవరూ లేరు మంచికీ చెడుకీ ఎవరయినా వుండాలి కదా ! మా రాణమ్మకి సంబంధాలు చూస్తున్నాం తెల్సినవాళ్లయితే హాయిగా వుంటుందని తాపత్రయం చేస్తున్నాను శేషయ్య తాత కోరిక ప్రకారం, ఈ పెళ్లి జరిగితే అంద

రికీ హాయిగా వుంటుంది ఏమంటావు.''

కాస్సేపు ఆలోచించాడు భద్రం. ''నన్ను ఆలోచించుకోనివ్వండి.''

''ఏ సంగతీ తొందరగా చెప్పుమరి.''

భద్రం తలూపి లేచాడు. పదయింది. ఎండ వేడెక్కుతోంది. గాలుపు ప్రారంభమవుతోంది. ''సాయంత్రం వస్తాను... భోజనంకి నా కోసం చూడొద్దు.''

''ఎండెక్కిపోయింది. రెండు మెతుకులు తినిపో! ''

భద్రం వెళ్ళిపోయాడు.

రామ్మూర్తి వాళ్ళింటికి వచ్చాడు.''భద్రం ఏడీ?'' భార్యనడిగాడు.

''ముందర ఫలహారం చెయ్యండి''పునుకుల పళ్ళెం భర్త ముందుకి తోసింది.

''ఏమిటి విశేషం?''నవ్వుతూ అడిగాడు

ధనమ్మ నిండుగా నవ్వింది. ''మావగారు అయ్యారు మరి! కష్టపడి చెప్పులు అరగదీసుకుని సంబంధం వెతికారుకదా మరి!''

''భద్రం ఒప్పుకున్నాడా?'' కంగారుగా అడిగాడు.

భద్రం స్పష్టంగా ఏమీ చెప్పకపోయినా ధనమ్మ ఫోర్ కాస్ట్ చేసింది. భద్రానికి ది బంగారంలాంటి అవకాశం. మంచి ఉద్యోగం, ఆస్తితో అనామకుడికి పిల్లని ఎవరుయిస్తారు? అందుచేత తప్పకుండా ఒప్పుకుంటాడు. వెంటనే ''ఊ'' అనకుండా కాస్త బెట్టు చేశాడంతే! తన అంచనాలు తప్పవని ధనమ్మ ధృఢ విశ్వాసం.

''మీకేమో మోహమాటం...నాకు తప్పుతుందా ?''

ఆరింటికి భద్రం వచ్చాడు. ముఖం చెమటతో నల్లబడిపోయింది. ప్రొద్దుటినుంచీ ఎండలో తిరిగాడేమో అలసటగా కనిపిస్తున్నాడు.

''రా...యిప్పుడే అనుకుంటున్నాం...ముందర స్నానం చెయ్యి. .అమ్మాయ్ రాణీ! బాత్ రూంలో నీళ్ళు వున్నాయో లేదో చూడు. .''

ధనమ్మ హడావిడి చేసింది.

భద్రం కాఫీ త్రాగుతూండగా, రామ్మూర్తి లోపలికి వచ్చాడు.

''ఇదిగో ఆర్డర్ కాగితం. నా బాధ్యత నెరవేరింది.''అన్నాడు రామ్మూర్తి.

''నేనూ సిద్ధంగానే వున్నాను. రాణిని పెళ్ళి చేసుకుంటాను.''

ధనమ్మ పొంగిపోయింది. సుప్పెడు పంచ

## అల్లుడూ — మావూ

దార తెచ్చి నలుగురి నోట్లోను పోసింది.

''శేషయ్యా నేనూ మరింత దగ్గిర వాళ్ళమయ్యాం''' రామ్మూర్తి ఆనందం ఇది.

* * *

నెల రోజుల తర్వాత భద్రం రాణీల పెళ్ళి వేడుకగా జరిగిపోయింది.

ఇది ధనమ్మ, రామ్మూర్తిల ఘన విజయమని, భద్రానికి ఎరచూపి వంచన చేశారని, భద్రం చిత్తుగా ఓడిపోయాడని ఎవరయినా భావిస్తే అది తప్పు. ఈ పెళ్ళి వ్యవహారంలో వారు చూపిన ప్రవర్తన భద్రం మరిచిపోలేదు. అది గుర్తుపెట్టుకున్నాడు. వారి దృష్టిలో తన విలువ ఏ పాటిదో, తన గౌరవం ఏ మేరకి ఉందో భద్రం మరచిపోలేదు. ఇంతటి జీవితంలో ఆత్మగౌరవానికి వెరచి భద్రం ఏపనీ చెయ్యలేదు. రాణి అనా

త్వరలో ప్రారంభం!

డైవోర్స్ - '70

హాస్య నాటకం

కారిత్వం మీద' తాతయ్య కోరిక' ముసుగులో ధనమ్మ చూపిన ఆడంబరం, 'ఇది నీకు అదృష్టం సుమా ? వద్దని చెడిపోకు సుమా !' అని హెచ్చరించడం మరచిపోలేదు.

మరితను పెళ్ళి ఎందుకు చేసుకున్నట్లు ? బ్రతుకు తెరువుకోసం. ఉన్నతమైన ఉద్యోగం కోసం. దీనితో పాటుగా మరో ముఖ్య సమస్య పరిష్కారం అయిపోతున్నది. అది రాణి పెళ్ళి. ఆమె అనాకారిత్వం ఆమె చేసుకున్న పాపం కాదు. అందమే ముఖ్యమనుకుంటే కురూపులు బ్రతకడమెలా ? వారి జీవితాలు ఏమవ్వాలి ? ఈ విశాలత్వం వల్ల రాణి జీవితాన్ని తనకి అనుబంధం చేసుకున్నాడు. రామ్మూర్తి, ధనమ్మల మీద ధ్వజ మెత్తడానికి రంగం ఏర్పరచుకున్నాడు.

'' రాణీ! బాహ్య సౌందర్యానికి కళ్ళు సంతోషిస్తే, హృదయ సౌందర్యానికి జీవితం సంతోషిస్తుంది. చిన్నప్పట్నుంచి కష్టాలలో పెరిగాను. ఏకాంత జీవితం అలవాటయిపోయింది. మరో మనిషి తోడు నీడగా నా చీకటి వెలుగుల్లో హాయిగా ఉంటుందన్న ఆశ నన్నుక్కిరి బిక్కిరి చేస్తోంది. నీకు నేను ఖరీదయిన జీవితం అందివ్వ లేకపోయినా, నన్ను చేసుకున్నందుకు పశ్చాత్తాపం పడనీయను.'' శోభనం రాత్రి తన జీవిత భాగస్వామితో భద్రం హృదయం విప్పి చెప్పుకున్నాడు.

రాణి జీవితంమీద, మనసుమీద పన్నీరు ఒలికింది. 'కురూపితనం' ముఖ్య సమస్య అయిపోయింది ఇప్పటిదాకా ! ఇంటా బయటా దానివల్ల ఎన్నో సమస్యలను, గాయాలను ఆమె పొందింది. విరక్తి, భయం, నిస్పృహ దట్టంగా వ్యాపించి వున్నాయి దానివల్ల. తనని కలుసుకునే పదికి తొమ్మిదిమంది తన కురూపితనాన్ని హేళన చేసేవారు. జోక్ చేసేవారు. 'ఇలాంటి దెయ్యాన్ని ఎలా కన్నావ్' అని తండ్రి అనడమూ, 'మా రాత కొద్దీ పుట్టావే' తల్లి ఈసడించడమూ రాణి మరచిపోలేదు ... ... అందం ప్రశక్తి లేకుండా, తన వ్యక్తిత్వాన్ని గౌరవించే మనిషిని చూడగానే రాణి పొంగిపోయింది. పున్నమి సముద్రంలా ఎగిరింది.

''ఇది నా అదృష్టం ! '' భద్రం మీద ఎనలేని గౌరవ, ఆరాధ్య భావం తలఎత్తింది.

ఓరోజు ఆఫీసునుంచి భద్రం ఆలస్యంగా వచ్చాడు. స్నానంచేసి వరండాలో కూర్చున్నాడు. రాణి కాఫీ తెస్తూ : ''అలా వున్నారేం ? '' అనడిగింది.

''కూర్చో చెబుతాను. ''

''ముందరనుంచీ నేను అనుకున్నదంతా జరుగుతోంది రాణీ ! మీ డబ్బుకోసం కుక్కలా మీ యింటికి వచ్చావని నలుగురూ చెవులు కొరుక్కుంటున్నారు. లోకులు కాకులు అనొచ్చు. అయినా అంతో యింతో నేను సంపాదిస్తున్నాను. మన కాళ్ళమీద మనం నిలబడదాం. మీ డబ్బుకోసం కాదని, నీకోసమే చేసుకున్నానని ఋజువు చేస్తాను !''

ఆవేశంగా అన్నాడు భద్రం.

''మీయిష్టం...నేను కాదంటానా ? ''

రాణి నిండు మనసుతో అన్నది. భర్త ఆమె కళ్ళకి పరిపూర్ణ మానవుడిలా కనిపించాడు. లోకులు అనుకున్న మాట ముందు తానూ అనుకుంది. డబ్బు మీద ప్రేమతప్ప తన మీద ఎందుకుంటుందీ ? పెళ్లయిన కొత్తలో తల్లి తన చేతికి రెండు వేలిచ్చి, అతడివెయ్యి ... ఖర్చుపెట్టుకోమను, అన్నది.

భద్రం ఉపయోగించుకోలేదు. ''ఎలా

సంగా బ్రతకడం నాకు చేతకాదు రాణీ! స్వశక్తివల్ల సంపాదించుకున్న పావలా నా దృష్టిలో లక్షలు విలువ చేస్తుంది"

అపార్థం చేసుకున్నందుకు రాణి తనను తాను నిందించుకుంది.

మర్నాడు భద్రం ఇల్లు వెతికాడు. అద్దె

## అల్లుడూ — మామ

నలభై రూపాయలు. అడ్వాన్స్ యిచ్చి వచ్చాడు. అప్పటికి సంగతి యింట్లో తెల్సింది. రామ్మూర్తి మండి పడుతున్నాడు

"ఇక్కడ ఏం తక్కువయింది? వేరే వుండాలన్న వుబలాటం ఎందుకు బయలు దేరింది? ఇది నాకు ఎంత తలవంపో తెల్సా?"

భద్రం సమాధాన మివ్వలేదు రామ్మూర్తికి

ధనమ్మ కూతుర్ని కేకలు వేసింది. "ఏమే! నీకయినా బుద్ధి లేదూ! అతగాడు




తొందరపడితే నీ తెలివి ఏమయింది ?"

"నాకేం తెలియదమ్మా అంతా ఆయన యిష్టం" రాణి కచ్చితంగా చెప్పేసింది.

చివరికి వేరుకాపురం తప్పలేదు మనసులు తెలుసుకున్న మనుషులు కనుక సంసారం సాఫీగా వాలుగాలిలోని పడవలా సాగిపోతున్నది ధనమ్మ రోజాకోసారి కూతుర్ని చూడడానికి వస్తుంది బియ్యం, పప్పులూ, బట్టలు వగైరాలు యిచ్చిపోతుంది

మరో వారంలో అవీ బందయ్యాయి— "ఇలా తేకమ్మా . మీఅల్లుడుగారు ఒప్పుకో వడంలేదు ఆయనకేదోలా వుందిట వద్దన్న ప్పుడు ఎందుకు ? సుఖంగానే వున్నానుకదా!"

ధనమ్మ అవాక్కయిపోయింది శాసిస్తూ బతికిన ఆమె మరొకరి శాసనానికి లోబడి పోయింది

ఇంతలో సంక్రాంతి వచ్చింది ఇద్దర్నీ పిలవండని ధనమ్మ పోరు పెట్టింది. రామ్మూర్తికి అహం అడ్డువచ్చింది తాడూ బొంగరం లేని భద్రం ఎదిరిస్తున్నాడు తననీ, తన విలువనీ లెక్కచెయ్యడంలేదు. అంచేత నౌకర్ని పంపించాడు

"నువ్వెళ్ళురాణీ ! నేను మాత్రం రాను. విలువలేనిచోటకి నేను వెళ్లను మీ అమ్మా, నాన్నా హీనంగా అంచనా వేశారునన్ను ఏం లేకపోయినా ఆత్మాభిమానముంది "

"మీరు లేకుండా నేను వెళ్లను" భర్తని సమర్థించింది ఆమె !

దీనితో రామ్మూర్తికి మరీ మండి పోయింది. తన హోదాని ఉపయోగించుకుని భద్రాన్ని డిస్మిస్ చేశాడు . . యిప్పడైనా లొంగడా. ఇతర ఉద్యోగస్తులు, కార్మికులు భద్రానికి మద్దత్తు ప్రకటించి, నెలరోజులు సమ్మెచేశారు మానేజ్‌మెంటు జోక్యంచేసుకుని ఉద్యోగం యిప్పించింది

రాణికికూడా దానితో తల్లిదండ్రులమీద గౌరవం పోయింది.

రెండు...పదినెలలు జరిగిపోయాయి !

దగ్గరేవున్న కూతుర్ని దూరం చేసుకుని రామ్మూర్తీ, ధనమ్మా వుండలేకపోయారు జీవితంలో కనిపించే వెలితి వార్ని పరిహసిస్తోంది. అహం కరిగిపోయింది. వ్యక్తిత్వం ముందు తలవంచేశారు ఈ శిక్షని మరి భరించలేక రాణియింటికి బయలుదేరారు.

స్వాగతమే లభించి వుంటుంది అక్కడ. ◉

పెద్ద కథ

# గంగిరెద్దులు

## రామ్‌దివాకర్

*(గత సంచిక తరువాయి)*

"పిల్లాడికి.. బాగోలేదు బాబూ వళ్లు కాలిపోతూంది"అన్నాడు

"ఏదీ? " మూర్తి లోపలికి వెళ్లాడు పిల్లవాడు అచేతనంగా పడివున్నాడు. నుదుట మీద చెయ్యి వేసాడు కాలిపోతోంది

"డాక్టరమ్మకి చూపించలేదా?"అడిగాడు.

"శర్మగారికి చూపించాను"అన్నాడు

"ఊర్లో డాక్టరుండగా నాటు మందులెందుకు?" కాస్త కఠినంగానే అన్నాడు

"డాక్టరమ్మ మందులకు చచ్చిపోతారు కదండీ ?!" అమాయకంగా అన్నాడు

"ఎవరు చెప్పారు?"

"శర్మగారు, .. ప్రెసిడెంటుగారు కూడా అన్నారండీ ."

వాళ్లందరినీ చంపేయాలనిపించింది మూర్తికి గబ గబ వెళ్లి సుశీలని తీసికొని వచ్చాడు

—అన్నీచూసి బయటకు వచ్చింది.

మూర్తీ బయటకు వచ్చాడు

" .అతను బ్రతకడు " అంది

కళ్లు గిర్రున తిరిగాయి మూర్తికి

"డాక్టర్ ప్లీజ్ అతనికి ఒక్కడే కొడుకు "మూర్తి

"సారీ మూర్తీ నాకూ బాధగానే వుంది కానీ పరిస్థితి చేయిదాటి పోయింది ఇప్పుడు నేనేంచేసినా లాభంలేదు పైగా నామీదకు వస్తుంది" బాధగా అంది

వెంకన్న భార్య గొల్లుమంది ఒక్కసారి

వెంకన్న లోపలికి పరిగెత్తాడు

మూర్తి, సుశీల బయటకు వచ్చారు భారంగా

* * *

వెంకన్న బాగా నీరసించిపోయాడు, కొడుకు పోయిన దగ్గర్నుంచి గడ్డం మాసి పోయింది కళ్లు లోతుకు పోయాయి.

ఊర్లో చాలామంది అతనిని ఓదార్చారు. మూర్తి రోజుకొక సారయినా అతన్ని చూసి వస్తున్నాడు

ఆ సమయంలో అతన్ని బాగా ఆదుకుంది మూర్తే

".. పిల్లాడిని డాక్టరమ్మకే చూపుంటే బతికేవాడేమోనండి" అన్నాడు దిగులుగా, ప్రెసిడెంటు గారితో రావిచెట్టు దగ్గర.

"భలేవాడివయ్యా మనచేతిలో ఏముంది. చావురాస పెట్టుంటే ఎవరూ తప్పించుకోలేరయ్యా . "అన్నారు రాయుడు గారు.

'నిజమే' అనుకున్నాడు వెంకన్న

"ప్రెసిడెంటుగారు చెప్పింది నిజమే మరి" అన్నాడు శర్మ

"మరి కాదేటి?" అన్నాడు రంగన్న.

* * *

కాలువలో గంటసేపు ఈది బయటకు వచ్చాడు మూర్తి

బట్టలు వేసుకొని, తలదువ్వుకొని చెట్టు కానుకొని కూర్చున్నాడు, ఈదుతున్న కుర్రవాళ్లని చూస్తూ

బస్సు వచ్చి అటు పక్క ఆగింది.

మూర్తి అటుచూసాడు

ఒక ముసలావిడ, కుర్రవాడు దిగారు

బస్సు కదిలింది

కుర్రవాడు ముసలావిడని బల్లకట్టు ఎక్కించి, బల్లకట్టును ఇవతలకి తెచ్చాడు

ఇటుప్రక్క ఒడ్డుకు రావటం కష్టం ముసలి వారయితే మరీ కష్టం

మూర్తి గబగబ వెళ్ళి ఆవిడకు సహాయం చేసాడు ముసలావిడా, కుర్రవాడు వెళ్ళిపోయారు

మూర్తి ఆలోచిస్తున్నాడు

"కలువమీద వంతెన వుంటే ? బస్సు